వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 09 ఫిబ్రవరి 2025

## కల్పవృక్ష వాహనంపై శ్రీవేంకటరమణుడు



పులివెందుల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :
పులివెందులలో వెలసిన శ్రీవేంకటరమణస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఐదవ రోజు వేంకటరమణుడు సతీసమేతుడై ఆనంద పర్వంలో తేలియాడుతూ కల్పవృక్ష వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. దేవదేవుని దర్శించుకునేందుకు భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. రకరకాల పండ్లతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో కొలువు తీరిన స్వామి సతీసమేతుడై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి గ్రామోత్సవంలో పురవీధులలో భక్తులు గోవిందనామ స్మరణలతో తమ భక్తిని చాటుకున్నారు. మంగళవాయిద్యాల మధ్య స్వామివారు ఊరేగుతుంటే.. స్వామి దివ్య మంగళ స్వరూపాన్ని చూసి భక్తులు తరించారు. రాత్రి స్వామివారు సర్వభూపాల వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి ఐదు శేషుల పడగలపై నాట్యం చేస్తున్నట్లు కనిపించే తీరు భక్తులను ఆకట్టుకుంది. మహిళలు స్వామివారి రథాన్ని లాగుతూ గోవిందా.. గోవిందా నామజపాలతో ముందుకు కదిలారు. భక్తులు కాయ, కర్పూరాలు సమర్పించి వేడుకున్నారు.

# అమృత్ పథకం నిధులపై తీవ్ర నిర్లక్ష్యం

### ఇంజనీరింగ్ అధికారులతో మున్సిపాల్టీకి శాపం... రూ.30.12కోట్ల నిధులు ఉన్నా సద్వినియోగం కాని దుస్థితి

**ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం రాజంపేట మున్సిపాల్టీకి శాపంగా మారింది. ప్రజలు 50ఏళ్ల క్రితం నాటి పైప్‌లైన్‌లతో కష్టాలు పడుతూనే ఉన్నారు. మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థను సమూలంగా పునర్ వ్యవస్థీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా నిధులు విడుదల చేసినా వాటిని సద్వినియోగం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి వస్తే తప్ప రాజంపేట మున్సిపాల్టీలో ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా రూ.30.12కోట్ల అమృత్ పథకం నిధులు మురిగి పోయే పరిస్థితి ఏర్పడింది. వివరాల్లలోకి వెళితే...**

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:
రాజంపేట మున్సిపాల్టీకి అమృత్, అమృత్-2 పథకం కింద మున్సిపాల్టీలో నీటి పైప్‌లైన్లను పూర్తి స్థాయిలో ఏర్పాటుచేసేందుకు రూ.30.12 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. గత ఏడాది అక్టోబర్‌లో నిధుల మంజూరుకు సంబంధించి ఉత్తర్వులు కూడ జారీ అయ్యాయి. నవంబర్‌లో టెండర్లు కూడ పిలిచారు. డిసెంబర్ 13నాటికి టెండర్లు వేసేందుకు చివరి గడువుగా నిర్ణయించారు. అయితే ఒక్క కాంట్రాక్టర్ మాత్రమే టెండర్ వేయడంతో టెండర్లను రద్దు చేశారు. ఆ తర్వాత అనంతపురంలోని పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కార్యాలయం నుంచి మరళా టెండర్లు పిలిచేందుకు అవసరమైన సాంకేతిక వివరాలను, కొత్త ఎస్టీమేట్‌లను వేసి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. పాత అంచనాలు కావడం వల్ల మరళా డీపీఆర్ సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. అయితే అలాంటి పనులు ఏమి చేయకుండా ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా నిధులు మంజూరై నాలుగు నెలలు కావస్తున్నా అడుగు పడలేదు. రాజంపేట మున్సిపాల్టీలో పైప్‌లైన్ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు అమృత్ నిధులతో 100ఎంఎం పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. చెయ్యేరు నది నుంచి వస్తున్న నీటిని పట్టణ పరిధిలోని ప్రాంతాలకు సరఫరా చేసేందుకు 110 ఎంఎం పైపులతో పాటు అవసరమైన చోట 280ఎంఎం, 300ఎంఎం, హెచ్‌డీపీఈ, డీఈ పైపులను కూడ ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మున్సిపాల్టీకి 7.7కిలో మీటర్ల దూరం విస్తరించి ఉంది. మున్సిపల్ అధికారులు కొత్త పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు మున్సిపల్ పరిధిని 4జోన్‌లుగా విభజించారు. అమృత్ పథకం ద్వారా 800కేఎల్ సామర్థ్యం కలిగిన ఈఎల్ఎస్ఆర్ ప్లాంట్‌లను జోన్-2లో నిర్మించాల్సి ఉంది. కొత్త పైప్‌లైన్ 77309 మీటర్ల పొడవున ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం మున్సిపాల్టీలో 8327కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. ఈ కనెక్షన్లకు 110ఎంఎం పైపులు ఏర్పాటుచేసి కొత్త కనెక్షన్లను అమృత్ పథకం ద్వారా ఇవ్వాలన్నది లక్ష్యం. అందులో భాగంగానే కొత్త ట్యాంక్ నిర్మాణానికి ఎస్టిమేట్‌లో 1.80కోట్లు కేటాయించారు. కొత్త పైప్‌లైన్‌కు 17.79కోట్లు కేటాయించారు. చెయ్యేరు నదిలో కొత్త పంపు సెట్ ఏర్పాటుకు 1.39కోట్లు కేటాయించారు. అయితే ఇంజనీరింగ్ అధికారుల ఉదాసీనత ప్రజలకు శాపంగా మారింది. నిధులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నుంచి మున్సిపాల్టీకి 30కోట్ల అమృత్ నిదులు మంజూరు అయినా సద్వినియోగం చేసే విశయంలో పాలక వర్గం కూడ చొరవ చూపడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం మారిన తర్వాత పాలక వర్గం పనులు జరగడం లేదన్నది బహిరంగ రహస్యం. అయితే అధికారులపై పాలక వర్గం అంతా అభివృద్ధి పనుల నిర్లక్ష్యం పట్ల నిలదీస్తే పనులు ఎందుకు జరగవనేది ప్రజల ప్రశ్న. ఏదిఏమైనా అనంతపురంలోని ఎస్ఈ కార్యాలయం అధికారులు ఇకనైనా రాజంపేట మున్సిపాల్టీకి మంజూరు అయినా అమృత్ నిధులతో టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



అతుకుల పైప్‌లైన్‌లకు మోక్షం ఎప్పుడో...

## సెంట్రల్ జైలులో రెండవ రోజు

# కొనసాగిన విచారణ

### హాజరైన డాక్టర్ చైతన్య రెడ్డి, జైలు సూపరింటెండెంట్ ప్రకాష్

పులివెందుల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :
మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ గా మారిన షేక్ దస్తగిరి ఫిర్యాదు పై రెండవ రోజు సెంట్రల్ జైలులో విచారణ కొనసాగింది. గతంలో కడప సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ గా పని చేసిన ప్రకాష్ తో పాటు బెదిరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ చైతన్యరెడ్డి విచారణకు హాజరయ్యారు. షేక్ దస్తగిరి ఫిర్యాదు మేరకు ప్రభుత్వం విచారణాధికారిగా రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెం డెంట్ రాహూల్ శ్రీరామ్ మొదటిరోజు శుక్రవారం షేక్ దస్తగిరిని 3 గంటల పాటు విచారించి వాంగ్మూలం నమోదు చేసిన విషయం విధితమే. రెండవ రోజు శనివారం విచారణ చేపట్టారు. ఈఆరోపణలు ఎదుర్కొంటున్న చైతన్య రెడ్డి, జైల్ అధికారి ప్రకాష్ విచారణకు హాజరయ్యారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో ఏ 5గా వున్న దేవిరెడ్డి శివంశకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ డి చైతన్యరెడ్డి, గతంలో కడప సెంట్రల్ జైలు సూపరింటెం డెంట్ గా పనిచేసిన ప్రకాష్ విచారణ అధికారి ఎదుట హాజరై తమ వాంగ్మూలం ఇచ్చారు.దస్తగిరి తన ఫిర్యాదులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో కడప సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా వున్న తనను 2023 నవంబరు 28న ఎస్ ఎస్.ఆర్ బ్యారక్ లోకి డాక్టర్ చైతన్యరెడ్డి జైలుకు వచ్చి తాను వివేకా హత్య కేసులో అప్రూవర్ గా మారినందున వివేకాహత్య కేసులో వై.ఎస్ అవినాష్ రెడ్డి, వై.ఎస్ భాస్కర్ రెడ్డి, డి శివశంకర్ రెడ్డిలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి అనుకూలంగా సాక్ష్యం చెప్పాలని బెదిరించారని, అప్పటి సిబిఐ అధికారి రామ్ సింగ్ కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని ప్రలోభ పెట్టారని, తమకు అనుకూలంగా మాట్లాడితే రూ.20 కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చారని అప్పట్లో దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక వేళ మేము చెప్పినట్లు వినకపోతే జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత నిన్ను చంపుతామని బెదిరించారని దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చైతన్యరెడ్డి తనను బెదిరించే సమయంలో అప్పటి జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ వారించలేదని ఫిర్యాదు చేశారు. చైతన్య రెడ్డి బెదిరించిన రోజే బయటకు చెబితే పులివెందులలో వున్న నా భార్య పిల్లల ప్రాణాలకు హానీ కలిగేదని, ఈ విషయాలను తనను పరామర్శించేందుకు వచ్చిన నా భార్య కు చెప్పాను, ఆమె మీడియాకు వెల్లడించడంతో జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ నన్ను వేధించడం మొదలు పెట్టారు చీకటి గదిలో వుంచి ఎవరితో మాట్లాడకుండా నిర్బందించారు. నా భార్యకు మతిస్థిమితం లేక మీడియాతో మాట్లాడినట్లు గా లేక వ్రాసి విడుదల చేయాలని ఒత్తిడి చేశారని ఫిర్యాదు చేశారు. దీని పై ఈ నెల 3వ తేదీన పులివెందుల పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది. ప్రభుత్వం దస్తగిరి ఫిర్యాదును తీవ్రంగా పరిగణించి విచారణకు ఆదేశించింది. 2వ రోజు విచారణలో రాహూల్ శ్రీరామ్ దాస్తగిరి ఆరోపిస్తున్న ఆరోపణలకు సంబంధించి అభిప్రాయాలను డాక్టర్ చైతన్యరెడ్డి, జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ ముందర వుంచి సమాధానాలు రాబట్టినట్లు తెలిసింది. షేక్ దస్తగిరిని ఎందుకు బెదిరించాల్సి వచ్చింది,, నీకు దస్తగిరికి ఏమి సంబంధం, వైద్య శిబిరం పేరుతో జైలులో దస్తగిరిని కలిశావా లేదా, రూ.20 కోట్లు ఆఫర్ చేశావా లేదా, వివేకా హత్య కేసులో నీరు ఏమి సంబంధం అని విచారణ అధికారి రాహూల్ శ్రీరామ్ డాక్టర్ చైతన్యరెడ్డిని ప్రశ్నించి ఆయనను నుండి వచ్చిన సమాధానాలు నమోదు చేసుకొన్నట్లు తెలిసింది. దస్తగిరిని ఎందుకు ఇబ్బంది పెట్టారు, ఎందుకు నిర్బందించాల్సి వచ్చింది, అతనితో ఎందుకు లేటర్ వ్రాయించు కోవాల్సి వచ్చింది, ఎస్. ఎస్.ఆర్ బ్యారక్ ఎదురుగా వున్న సీసీ కెమెరా ను ఇంతకు ముందు అమర్చారు, ఇప్పుడు ఎందుకు మాయమైంది, సీసీ పుటేజీ ఎక్కడ వుందని రాహూల్ శ్రీరామ్ జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ ను ప్రశ్నించి సమాధానాలు రాబట్టినట్లు తెలిసింది. ఇరువురు వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. ఇరువురిని ప్రక్క ప్రక్కనే విచారించినట్లు తెలిసింది. విచారణాధికారి తన విచారణ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి

### వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద
### వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తోపాటు అన్నమయ్య జిల్లా డిఆర్వో హాజరు
### అక్రమ మైనింగ్ అరికట్టాలని, పీఎంజిఎస్‌వై సడలింపుపై సభ తీర్మానం





కడప, ఫిబ్రవరి 8 : ప్రభాతవార్త
ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా అంకిత భావంతో అధికారులు ప్రజాప్రతినిధులు పని చేయాలని జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తోపాటు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా డిఆర్వో, జెడ్పి డిప్యూటీ సీఈవో మైథిలీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కుడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలన్న లక్ష్యంతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. సమావేశంలో తొలుత జెడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ వైయస్సార్, అన్నమయ్య జిల్లాల్లోని అన్ని వర్గాలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామన్నారు. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతి అంశాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తనాలు బయటి మార్కెలో కన్నా అధిక రేట్లు ఉన్నాయని దీంతో రైతులకు ఆర్థికంగా భారం అవుతోందని రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు సభ్యులు సభా పూర్వకంగా తెలిపారు. పెన్షన్ల తొలగింపు, డిజేబుల్ పెన్షల కోసం నిర్వహించే సదరం టెస్టుల విషయంలో నిజమైన లబ్దిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకంటే బయట దళారులే అధిక ధరను చెల్లించి రైతులకు లాభదాయకంగా ధాన్యాన్ని పొలం వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారని ఎంపీ ఆవినాష్ రెడ్డి, పలువురు జెడ్పిటిసి సభ్యులు సభాముఖంగా తెలియజేశారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధరను పునర్ నిర్ణయించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బరు పేర్కొన్నారు. ఈక్రాప్ బుకింగ్ ప్రక్రియను సరిగా చేయడం లేదంటూ రైతుల వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని కావాలనే ఇలాంటి తప్పిదాలు చేయడం జరుగుతోందని, తప్పిదాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి సభాముఖంగా తెలియజేశారు. అలాగే వీరపునాయునిపల్లె మండలం గంగిరెడ్డి పల్లె గ్రామం ప్రభుత్వ వెబ్ ల్యాండ్‌లో చూపడం లేదని రెవెన్యూ రికార్డుల్లో తమ ఊరిని చేర్చాలని జెడ్పిటిసి సభ్యులు కోరారు. అలాగే రైతులకు 9 గంటల పాటు అంతరాయం లేని విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ పథకం (ఇంటింటికీ సోలార్)ను గృహ అవసరాలకు కాకుండా వ్యవసాయానికి కూడా వర్తింపజేయాలని కోరారు. బ్రహ్మంగారి మఠం పిహెచ్ సిలో 24 గంటల పాటు రెండు షిఫ్టుల్లో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని బి.మఠం జెడ్పిటిసి కోరగా ఇటీవల గుండెపోటు మరణాలు అధికామవుతున్న నేపత్యంలో జిల్లా కేంద్రానికి 100 కి.మీ. దూరంలో ఉన్న పొరుమామిళ్ల సీహెచ్ సి లో ఒక కార్డియాలజీ వైద్యున్ని ఏర్పాటు చేయాలని పొరుమామిళ్ల జెడ్పిటిసి కోరారు. అంతేకాకుండా అన్ని గ్రామాల్లో ప్రజలకు గుండెపోటుపై అవగాహన కూడా కల్పించాలన్నారు. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని వెంటనే ఫిల్ చేసి ఈ విద్య సంవత్సరానికి 1వ తరగతిలో 100 ఉత్తీర్ణత ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు.

#### జెడ్పి సర్వ సభ్య సమావేశ తీర్మానం

జిల్లాలో అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని, పీఎంజిఎస్ వై (ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన) కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా 500 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో చేపట్టే రోడ్ల అనుసంధాన కార్యక్రమాన్ని 200 లకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో కూడా రోడ్లను వేయాలనే రెండు అంశాలకు సంబంధించి కోరిన సభ్యుల ప్రతిపాదనల మేరకు ప్రభుత్వానికి నివేదించి చర్యలు తీసుక్కవడం జరుగుతుందని సర్వసభ్య సమావేశం తీర్మానించడం జరిగింది. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.



## మొలకలచెరువులో

# ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఐచర్
### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి
### కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన మొలకలచెరువు పోలీసులు

ములకలచెరువు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త





రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం ములకలచెరువులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు సత్యసాయి జిల్లా, గాండ్లపెంట మండలానికి చెందిన సోమశేఖర్ మదనపల్లెలో భవన కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే సోమశేఖర్ బంధువుల దివాసాలు ఉండగా శనివారం తన ద్విచక్ర వాహనంలో భార్యా పిల్లలతో మదనపల్లి నుంచి బయలుదేరాడు. అయితే ములకలచెరువు షాది మహల్ సమీపంలో కదిరి నుంచి మదనపల్లె వైపు వస్తున్న ఐచర్ వాహనం సోమశేఖర్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో సోము(35) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో సోమశేఖర్ భార్య కవిత (25), కుమారుడు రెడ్డి శేఖర్ (5), సిద్దేశ్వరి (3)లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి మూలకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రధమ చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం చిన్నారులు ఇద్దరిని ప్రైవేట్ వాహనంలో, కవితను 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి సిద్దేశ్వరి మృతి చెందింది. కవిత కుమారుడు రెడ్ షేకర్లను మెరుగైన వైద్యం కోసం తిరుపతిలో రెఫర్ చేశారు. తిరుపతి రూయాలో రెడ్డి శేఖర్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కవిత పరిస్థితి విషమంగా ఉంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ సంఘటనపై ములకలచెరువు పోలీసులు కేసు నమోదు విచారణ చేపట్టారు. గత రెండేళ్ల క్రితం ఇదే ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం జరిగింది.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

### - ఘటనా స్థలానికి చేరుకున్న ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు

సిద్దవటం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:
సిద్దవటం భాకరాపేట రహదారి గ్రామ శివారులో ఉన్న మద్యం షాపు సమీపాన కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వ్యక్తికి బలమైన గాయాలు తగిలాయి. వివరాల్లోకి వెళ్తే.. గ్రామ నివాసి చలపాటి రామ సుబ్బయ్య(60) ద్విచక్ర వాహనంలో పొలాల వద్దకు వెళ్తుండగా శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి పొట్టి శ్రీరాములు జిల్లా మర్రిపాడు మండలం జూకుంట గ్రామానికి వెళ్తున్న కారు అదుపు తప్పి ఢీకొట్టింది. కారులో కొండల రావు, గీత కుటఉంబ సభ్యులు ప్రయాణిస్తుండగా ఘటన జరిగింది. గాయపడ్డ వ్యక్తికి బలమైన గాయాలు తగలడంతో స్థానికులు 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం కడప రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షుడిగా కేశవరెడ్డి



రామసముద్రం ఫిబ్రవరి8 ప్రభాతవార్త

మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులుగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డిని నియమించారు. ఈ మేరకు కేశవరెడ్డిని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులుగా నియమిస్తూ శుక్రవారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో వైయస్సార్సీపీకి ఆదరణ తగ్గకూడదని పార్టీ అధిష్టానం భావించింది. ఇందుకు పార్టీకి రథసారథిగా మంచి వ్యక్తిని నియమించాలని గత రెండు నెలలుగా ముమ్మర ప్రయత్నం చేసింది. ఇతని నియామకం పట్ల రామసముద్రం వైసీపీలో నూతన ఉత్సాహాన్ని నింపింది. తనను పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, నిసార్ అహ్మద్, నరేష్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కమల నాదుల సంబరాలు

సుమడుపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :

ఢిల్లీ నందు జరిగిన ఓట్ల లెక్కింపులో భాగంగా భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా సుండుపల్లి మండలం కూడలి నందు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. ఢిల్లీ నందు వరసగా 27 సంవత్సరాలు కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజలు బీజేపీకె ఆదివారం భారీ విజయాన్ని నమోదు చేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు యస్ వి రమణ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాజంపేట అసంబ్లీ కన్వీనర్ రామా జగదీష్, రంగయ్య నాయుడు, బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ కే వెంకటరామరాజు, బీజేపీ సీనియర్ నాయకులూ గోపాలరాజు, సుబ్బరాజు,నాగరాజా,రాచరాయుడు సుండుపల్లి మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య, బిజెపి ఓబీసీ మండల అధ్యక్షులు జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఆర్ శివశంకర్, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సుబ్బరామరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు రెడ్డయ్య చారి, టిడిపి యువ నాయకులు సురేష్ నాయుడు సిద్దేశ్వర మోహన రెడ్డయ్య అశోక్ నాయుడు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు పట్టణంలో సంబరాలు

మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతాపార్టీ ఘన విజయం సాధించడం పట్ల పట్టణంలో బిజెపి నాయకులు బాణసంచాపేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ 27ఏళ్ళ తరువాత ఢిల్లీలో బిజెపి గెలుపొందిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఢిల్లీ ఓటర్లు ఆకర్షితులై బిజెపిని గెలిపించడం జరిగిందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలు, స్కామ్‌ల పట్ల ప్రజలు విసుగుచెంది కాంగ్రెస్, ఆమ్ ఆద్మీని ఘోరంగా ఓడించారన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భువనేశ్వర్‌సత్యా, ఆకుల క్రిష్ణమూర్తి, పూలనాగరాజు, నారధరెడ్డి, వర్మా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్షలకు ఆశాలకు డ్యూటీలు రద్దు చేయాలి

మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి ఆశాలకు వేసిన డ్యూటీలు రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పరీక్షలు జరుగుతున్న కేంద్రాల వద్ద వైద్యం పట్ల అవగాహన లేని ఆశా కార్యకర్తలకు డ్యూటీలు వేయడం ఏంటని ప్రశ్నించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపుల పేరుతో డ్యూటీలు వేయడం విద్యార్థులకు ఏదైనా జరిగితే వైద్యాధికారులే బాధ్యత వహించాలన్నారు. ఆశాల స్థానంలో ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలను డ్యూటీలు వేయడం పట్ల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆశాలకు సంబంధం లేని పనులను వైద్యాధికారులు డ్యూటీల పేరుతో ఇబ్బందులు పెట్టడం భావ్యం కాదన్నారు. వెంటనే వారి డ్యూటీలను రద్దు చేసి ఏఎన్ఎంలకు అప్పగించాలన్నారు. లేనిపక్షంలో మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదుచేసి విద్యార్థుల తరపున పోరాడుతామన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరసా వెంకటనారాయణ బట్‌ను శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అన్నమయ్యజిల్లా మదనపల్లెలోని కోర్టు ఆవరణంలో నూతనంగా నిర్మించిన కోర్టు భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన దేశ సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తికి ఆయన పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బిసిలకు వైఎస్ఆర్ పార్టీలో సముచిత స్థానం

మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



బిసిలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. అన్నమయ్య జిల్లా బిసిసెల్ అధ్యక్షులు శనివారం వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బిసిలకు మాజీ ముఖ్యమంత్రి, వైకాపా వ్యవస్థాపకులు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు అన్ని విధాల సముచిత స్థానం ఇస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన పదవుల నియామకాల్లో కూడా బిసిలకే ఎక్కువగా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియామకం అయిన షమీంఅస్లాం నిస్సార్‌అహ్మద్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు నిమ్మనపల్లె అధ్యక్షులు శ్రీనివాసులు, రామసముద్రం అధ్యక్షులు కేశవరెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు దండు కరుణాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

రామసముద్రం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు శనివారం వేలూరు ఆసుపత్రిలో మృతి చెందాడు. రామసముద్రంలోని కర్నాలవీధికి చెందిన రామచంద్రరాజు కుమారుడు వేణు(25) వారం రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రం ఏలూరులో ద్విచక్రవాహనంపై వెలుతుండగా కారు ఢీకొని గాయపడ్డాడు. వేలూరు ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం చేర్పించారు. వారం రోజులు మృత్యువుతో పోరాడి శనివారం మృతి చెందాడని కుటుంబసభ్యులు తెలిపారు. యువకుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు గ్రామస్థుల్లో విషాదఛాయలు అలుముకొన్నాయి.

## ప్రజాసేవకే అంకితం

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



మండలంలో నూతనంగా ఎంపికైన కొమ్మెపల్లి శ్రీనివాసులురెడ్డి శనివారం స్థానిక బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. టపాకాయలు పేల్చారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట వైఎస్ఆర్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎల్లవేలలా అందుబాటులో ఉండి ప్రజాసేవకే అంకితం అవుతానన్నారు. పార్టీ నాయకత్వం తమను గుర్తించి ఈ పదవి కట్టబెట్టిన ఎంపి మిథున్‌రెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌కు ధన్యవాదలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఎర్రయ్య, ఖాన్, ఖాసీం, మౌలా, నాగరాజ, జిరాక్స్ జయ, రెడ్డిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం



ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుకోవడంలో క్రమశిక్షణ చాలా అవసరం అని విజయవాడ జోనల్ మున్సిపల్ కమిషనర్ బూసా రమ్య కీర్తన పేర్కొన్నారు. స్థానిక శేగిరెడ్డి కళ్యాణ మండపంలో శనివారం రవీంద్ర హైస్కూల్ 28వ వార్షికోత్సవ వేడుకలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బంగారు భవిష్యత్కు బాట వేసుకోవాలన్నారు. శివదర్శనానంద సరస్వతీ మాతాజీ మాట్లాడుతూ చదువుతో పాటు నైతిక విలువను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల వ్యవస్థాపకుడు పల్లేటి ప్రభాకరరెడ్డి విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చదువు ప్రాముఖ్యతను వివరించారు. చదువులో రాణించిన వారికి ఈ సందర్భంగా మెమెంటోలు అందించారు. విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ పల్లేటి విష్ణుకుమార్‌రెడ్డి, డైరెక్టర్ సౌజన్య, ప్రధానోపాధ్యాయులు ఖాదర్వలి. పవన్, పుష్పరాణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలు చేయడం టిడిపికి తగదు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



వైసిపి మైనారిటీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజాపై వ్యక్తిగత దూషణలు చేయడం టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ ఖలీల్‌కు తగదని వైసిపి మైనార్టీ నాయకులు సోషల్ మీడియా ప్రతినిధి మహబూబ్ బాషా కింగ్ బాషా పేర్కొన్నారు. శనివారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 30 ఏళ్ల చరిత్ర ముక్తియార్‌కు ఉందని అన్నారు. కానీ ఆయిల్ మిల్ కాజా గురించి కాదన్నారు. ఆయిల్ మిల్ ఖాజా డమ్మీ వైస్‌చైర్మన్ అని ఖలీల్ అవాకులు చెవాకులు పేలడం సరికాదన్నారు. మొట్టమొదటిసారిగా కౌన్సిలర్‌గా గెలిచి మున్సిపల్ వైస్ చైర్మన్గా పదోని అలంకరించిన ఆయిల్ మిల్ ఖాజా గురించి అవాకులు చవాకులు పేలడం సరికాదన్నారు. వ్యక్తిగత దూషణలు చేయాలంటే ప్రతి ఒక్కరిపై ఎన్నో ఉన్నాయని సోమశిల ప్రాజెక్టు ప్రాంతంలో జరిగిన అరాచకాలను దారి దోపిడీలు మట్కా నిర్వహణ లాంటి వాటి గురించి మాట్లాడవలసి వస్తుందని, అలా కాకుండా వ్యక్తిగత దూషణలు మాని ప్రొద్దుటూరు పట్టణ అభివృద్ధి పై సద్విమర్శలు చేస్తే బాగుంటుందని సూచించారు. ఈ సమావేశంలో టివి మెకానిక్ రఫీ అఫ్సర్ ఇద్రిస్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

రామసముద్రం ఫిబ్రవరి8 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీఐ సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాల నడిపే వారందరూ సీటు బెల్ట్ పెట్టుకుని సురక్షితమైన ప్రమాణం చేస్తూ ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని తెలిపారు. విద్యాసంస్థల పరిధిలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని, గంజాయి వినియోగించిన, అమ్మినా, పల్లెల్లో పాత కక్షయలతో గొడవల చేసిన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరికలు చేశారు. ఇక్కడకి బదిలీపై వచ్చిన ఎస్సై మీకు సుపరచితులే కరోన కష్టకాలంలో విధులు నిర్వహించారని, మండల ప్రజలపై అవగాహన కలిగి ఉన్నారన్నారు. ఈ సమావేశంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మూడేళ్లుగా టిడిపి బీసీ నాయకులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాలు వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. అన్నదాతనే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు చదువుకునేందుకు ఆర్థిక చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ సీతంపల్లి రమణ నల్లం రవిశంకర్ బంగి శివ యేసునాథరెడ్డి బోడెం ప్రసాద్ నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు జయచంద్ర యాదవ్ చింతల రాఘవేంద్ర యాదవ్ పూల బాషా తదితరులు పాల్గొన్నారు.

## నీరు వృధా చేస్తే కఠిన చర్యలు

సుండుపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :



పించా కుడి, ఎడమ కాలువల క్రింద రైతులు దాదాపుగా వరి నాట్లు వేసుకున్నారని, చివరి ఆయకట్టు వరకు ఉన్న రైతుకు నీరు అందేలా అందరూ రైతులు సహకరించాలని, కుడికాలువ పైన కొన్నిచోట్ల రైతులు ప్రధాన కాలువకి అడ్డుకట్ట వేసి వారి తూముకు నీరు మళ్ళించడం జరుగుతుంది. కావున దిగువ ప్రాంతంలో ఉన్న రైతులకు నీరు సరిగ్గా చేరడం లేదు. రైతులెవరైనా కాలువలో పారే నీటికి ఆటంకం కలిగిస్తే శాఖపరమైన కఠినమైన చర్యలు తీసు కొంటామని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి నాగేంద్రనాయక్ తెలియజేసారు.

## ఢిల్లీలో బిజెపి ఘనవిజయం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఢిల్లీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ 47 సీట్లు సాధించి ఘన విజయం సాధించిన సందర్భంగా ప్రొద్దుటూరులో బిజెపి పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నాయి శనివారం స్థానిక పుట్టపర్తి నారాయణ ఆచార్యుల కూడలి చేరుకొని బాణసంచా పెంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సివి జయలక్ష్మి పట్టణ రెండవ అధ్యక్షులు పాలెం రెడ్డి కిరణ్ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి ఓ కన్వీనర్ గౌరీ శంకర్ రాజుపాలెం మండల అధ్యక్షులు బీజేపీ నాయకులు చలపతిరావు కమ్మగిరి పరమేశ్వరరావు హరి కృష్ణ ఏబీవీపీ శివ నారాయణ వీహెచ్పీ మల్లికార్జునరావు నాగార్జున శ్రీరామ భక్త బృందం దశమంతం బాబు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనబాక బ్రహ్మం మృతిపై పూర్తి విచారణ చేయాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

తన అన్న పనబాక బ్రహ్మం మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని మృతుడి సోదరి శివలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పనబాక బ్రహ్మం మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని, ఆత్మహత్య కాదని హత్య అన్న కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఉరేసుకుని చనిపోయింటే పోలీసుల సమక్షంలో పంచనామా చేయాలని, కానీ ఆసుపత్రికి తరలించడం ఏంటని, దీనిపై పోలీసులు విచారించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్తే సరిగా స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మృతుని తల్లి సంధ్యావతి, సోదరుడు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఘన విజయంపై సంబరాలు



పీలేరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా పీలేరు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పీలేరు క్రాస్ రోడ్‌లో టపాసులు కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి చంద్రశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ వి వెంకటరమణ బిజెపి మండల అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సుధారాణి మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షుడు పీఎం ఖాన్ మరియు పట్టణ సీనియర్ బిజెపి నాయకులు మిలిటరీ నారాయణస్వామి, నరసింహులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల విజయోత్సవం



తంబళ్లపల్లె ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ః

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో మండలంలోని బిజెపి, కూటమి నాయకులు విజయోత్సవం నిర్వహించారు. క్రాస్‌రోడ్‌లో బిజెపి మండల అధ్యక్షుడు రమణ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగిన బిజెపికి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వం వర్థిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మగ్గాలు లక్ష్మయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బయ్య, నరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు రామచంద్ర, పురుషోత్తం, నరసింహులు, రఘుపతి, పీర్ల మాబు, భాష, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామంజులు, వెంకట సిద్ధులు, బిజెపి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



మైదుకూరు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:

సి.ఎం సహాయక నిధి కింద రూ.69,47,806 మైదుకూరు నియోజవకవర్గానికి చెందిన దాదాపు 38 మంది బాధిత కుటుంబాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడకుండా కుటుంబాలకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే గారికి అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఎప్పుడు ఇంతగా సాయాన్ని అందించలేదని బాధితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, యాపరాల చిన్న, పాలమాబు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో చరిత్ర తిరగరాసిన బిజెపి

చిట్వేలి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త:

దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో 48 సీట్లు సాధించి మోడీ నాయకత్వంలోని బిజెపి పార్టీ చరిత్ర తిరగ రాసిందని ఉమ్మడి జిల్లా భాజాపా కార్యవర్గ సభ్యులు ఆకేపాటి. వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ఫలితాలపై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చిట్వేలి లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తాను మాట్లాడుతూ ఎదురులేదని విర్రవీగిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ కు ఇది చెంపపెట్టు చర్య అని అన్నారు.మోడీ తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి బిజెపికి ఢిల్లీప్రజలు పెద్దపీట వేశారని వెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాసభను జయప్రదం చేయండి



తంబళ్లపల్లె ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ః

అజయ్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 16న జరిగే జాతీయ బీసీ సంక్షేమ సంఘాల మహాసభను జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షురాలు పద్మావతి పిలుపునిచ్చారు. శనివారం ఆమె తంబళ్లపల్లె మండల కేంద్రంలో బీసీ సంఘం నాయకులతో సమావేశమై బీసీ మహాసభను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించి మన సమస్యలు పరిష్కారానికి కలిసి రావాలన్నారు. ఈ మహాసభకు రాష్ట్ర బీసీ మంత్రి సవిత, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్ భాష జాతీయ, రాష్ట్రస్థాయి బిసి నాయకులు హాజరవుతారని తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత సంఘ అధ్యక్షుడు వీర భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జయరామ్ యాదవ్, తంబళ్లపల్లె బీసీ సంఘం నాయకులు మల్లికార్జున, రామలక్ష్మమ్మ (వడ్డెర) రెడ్డప్ప, నరసింహులు (రజక) బాలకృష్ణ, రామాంజులు, శంకర (నాయి బ్రాహ్మణ) నరేంద్ర (నాయుడు) పాల్గొన్నారు.

## 5 మంది జూదరుల అరెస్ట్

చిన్నమండెం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

మండలంలోని చిన్నమండెం గ్రామం మోడల్ స్కూల్ వెనుక బాగం లో హంద్రీ నీవ కాలువ సమీపంలో శుక్రవారం రాత్రి జూదం జరుగుతున్న పక్కా సమాచారం మేరకు యస్ ఐ సుదాకర్ సిబ్బందితో కలసి దాడి చేసి 5 మంది జూదరులను పట్టుకొన్నారు.వారివద్ద నుండి రూ 60 వేల 9 వందల రూపాయలు స్వాదినం చేసుకొని కేసునమోదు చేసారు.వారిని సోమవారం రాయచోటి లో కోర్టుకు హాజరుపరుస్తామని తెలిపారు.

## బిజెపి నాయకులు సంబరాలు

రామసముద్రం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతాపార్టీ ఘన విజయం సాధించడం పట్ల బిజెపి నాయకులు బాణసంచాపేల్చి సంబరాలు జరిపారు. నఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణమూర్తి, మండల అధ్యక్షులు ఇంజం ఆనంద్‌కుమార్‌లు మాట్లాడుతూ 27ఏళ్ళ తరువాత ఢిల్లీలో బిజెపి గెలుపొందిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఢిల్లీ ఓటర్లు ఆకర్షితులై బిజెపిని గెలిపించడం జరిగిందన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుజిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌మోది, నాయకులు మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శేఖర్, భాస్కర్, వాలెప్ప, మంజుల, కదిరప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎన్ఎస్ఎస్ కమిటీ నియామకం




రాయచోటి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నూతన ఎన్ఎస్ఎస్ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపల్ వి. బాలాజీ చైర్మెన్‌గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్‌గా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కే. రెడ్డయ్య, కోకన్వీనర్‌గా మేనేజ్మెంట్ విభాగానికి చెందిన ఎం. పావని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎం. హరినాథ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన మహేష్‌కుమార్‌రెడ్డి, హ్యూమానిటీస్ విభాగానికి చెందిన గణేష్‌బాబు, మెకానికల్ విభాగానికి చెందిన నమ్రత, సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సౌజన్య ఈ విభాగంలో సభ్యులుగా నియమించామని తెలియజేశారు. ఈ నూతన కమిటీ నియామకం సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే, ఉన్నత విలువలను పాటిస్తూ, క్రమశిక్షణ, అంకితభావం వంటి లక్షణాలను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. రెడ్డయ్య, కో కన్వీనర్ ఎం.పావని, విభాగపు సభ్యులు ఎన్ఎస్ఎస్ యూనిట్ లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు.

## ఆటో డ్రైవర్ల అందరూ లైసెన్స్ కలిగి ఉండాలి



పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

రోడ్డు సేఫ్టీలో భాగంగా పోరుమామిళ్లలోని ఆటో డ్రైవర్‌లను అందరిని కౌన్సిలింగ్ నిమిత్తం శనివారం పోలీస్‌స్టేషన్‌కి పిలిపించి ఎస్సై ఆర్‌వి కొండారెడ్డి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లతో ఎస్సై కొండారెడ్డి ఆటో డ్రైవర్‌లందరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్ లు వాహనానికి సంబందించిన అన్ని డాకుమెంట్స్ వ్యాలిడిటీ తో కలిగి ఉండాలని ఆటో డ్రైవర్‌లు అందరూ యూనిఫార్మ్ ధరించాలన్నారు. ప్రయాణికులను ఆటో ఎక్కించుకునే సమయంలో, వారిని దించే సమయంలో రోడ్ ఎడమ ప్రక్కకు ఆపి ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ఆటోలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదున్నారు. ఆటోను పరిమితి మించి స్పీడ్ పోనివ్వరాదని, ఆటో డ్రైవర్‌లు ప్రయాణికులతో మర్యాధపూర్వకంగా నడుచుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో బిజెపి సంబరాలు



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం పట్ల అన్నమయ్య జిల్లాలో బిజెపి నేతలు సంబరాల్లో మునిగిపోయారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఖాతా తెరవకపోవడం బట్టి దేశ భవిష్యత్తు బిజెపికి సాధ్యమని ఢిల్లీ ఓటర్ స్పష్టం చేసినట్లయిందని జిల్లా బిజెపి నేతలు వ్యక్తపరుస్తున్నారు. బీజేపీకి ఓటు వేసి ఈ అద్భుతమైన విజయాన్ని అందించినందుకు ఢిల్లీ ప్రజలకు అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. కేజ్రీవాల్ ఓటర్లను ప్రలోభ పెట్టడానికి అన్ని ఉచితాలను ఇచ్చినప్పటికీ ఢిల్లీ ప్రజలు తిప్పికొట్టారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని చూసి సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఓటు వేశారన్నారు. ఢిల్లీ కోటపై కాషాయపు జెండాను ఎగరవేసి చీపురును ఛీ కొట్టి, చేతిని చిదిమేశారని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్‌నాయుడు పేర్కొన్నారు. ఢిల్లీ పీఠంపై కమలాన్ని వికసింపజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## కళలు, కవిత్వాలను కాపాడుకుందాం




వాల్మీకిపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

ప్రాచీన కళలు, కవిత్వాలను కాపాడుకోవాల్సిన బాధ్యత, అవసరం మనపై ఉందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. స్థానిక సయ్యద్ మస్తాన్ ఖాజాపీర్ దర్గా ఉరుసు మహోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే వాల్మీకిపురానికి వచ్చారు. ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా దర్గాకు చాదర్ను సమర్పించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం దర్గా ఆవరణలో నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మన ప్రాచీన కళలు, కవిత్వాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు సంధాని బాషా, మతపెద్దలు ఖాజాపీర్, ఖలందర్, సయ్యద్బాషా, యూసుఫ్, మహమ్మద్ అలీ, డిష్ బ్రదర్స్, చాను, గౌస్, సాధిక్, జంషీద్, రియాజ్, ముస్లిం యువత పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

చాపాడు. ఫిబ్రవరి 8. ప్రభాతవార్త



మండలంలోని నక్కల దిన్నె గ్రామం నందు శనివారం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ విగ్రహ, శిఖర, ధ్వజ ప్రతిష్ట వేడుకలు ఆలయ చైర్మన్ శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శెట్టిపల్లి రామసుందర్ రెడ్డి, ఐఏఎస్, ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద వితరణ పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి తోపాటు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు చిప్పగిరి ప్రసాద్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు మండలంలోని గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై కార్యక్రమం విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# విద్యతోనే అభివృద్ధి



**పీలేరు, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**
విద్యతోనే సమగ్రాభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని మైనారిటీ ప్రభుత్వ సలహాదారు ఎండీ షరీఫ్ అన్నారు. శనివారం పీలేరు ఉర్దూ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిలు చదువు మధ్యలో మానేయకుండా అభివృద్ధి చెందేవిధంగా కొనసాగించాలన్నారు. ప్రతి ఒక్కరికి విద్య అనేది ఒక భవిష్యత్తు మార్గమని ఆయన సూచించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఉర్దూ భాషను అంగ్లమాధ్యంలో మార్పడం విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు. ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కషిచేసింది సీఎం చంద్రబాబునాయుడు అని గతంలో సీఎం చంద్రబాబునాయుడు 1300 పోస్టులు భర్తీచేసిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న విద్యావిధానంలోని లోపాలను సవరించి విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి మంత్రి నారా లోకేష్ కషిచేస్తున్నారన్నారు. పీలేరు ఉర్దూ పాఠశాల అభివృద్ధికి తమవంతు కషిచేస్తామని ఆయన అన్నారు. పదేళ్లుగా సాగుతున్న భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నిర్మాణంలో కొనసాగుతున్న పాఠశాల భవనంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చుకున్నారని ఆయన ఆవేదన చెందారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఇదివరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20లక్షలు సరిపోవని మరో రూ.50లక్షలు వరకు ఖర్చు వస్తుందని ఈమేరకు నిధులు మంజూరు చేయదానికి స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి సహకారంతో ముందుకు వెళతామని ఆయన చెప్పారు. పీలేరు ఉర్దూపాఠశాలలో 71 మంది బాలురు ఉండగా 108 మంది బాలికలు ఉన్నారని తల్లిదండ్రుల కోరిక మేరకు జూనియర్ కళాశాల మంజూరుకు కషిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పఠాన్ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ జాకీర్‌హుస్సేన్ పఠాన్‌లను బీసీ -ఈలో చేర్చాలని విన్నవించారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో ఈరిజర్వేషన్ విధానమే జరుగుతున్నదని ఆయన అన్నారు. గత 15 సంవత్సరాలు రిజర్వేషన్ సౌకర్యం లేకపోవడంతో లక్ష కుటుంబాలు విద్య, ఉద్యోగం కోల్పోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఆకార్యక్రమంలో నాయకులు మల్లెం రెడ్డిబాషా, అత్తార్ చాన్‌బాషా, అల్లావుద్దీన్, తహశీల్దారు భీమేశ్వరరావు, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



**సిద్దవటం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మన ఊరి కోసం సేవా సంస్థ ఫౌండర్ చైర్మన్ అవ్వారు రవిశంకర్ అన్నారు. మండలంలోని మాధవరం–1 బస్టాండ్ వద్ద మన ఊరి కోసం సేవా సంస్థ సభ్యుల సహకారంతో చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వేసవి కాలం పూర్తయ్యే వరకు ప్రతి రోజు స్వచ్ఛమైన చల్లటి తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ కూడలిలో సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పుత్తా శ్రీనివాసులు, ఉప్పల రామకృష్ణ, మాసా బాలకృష్ణ, శ్రీరామదాసు వెంకట్, అవ్వారు వెంకట సుబ్బయ్య, వెంకట నరసయ్య, పుత్తా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన



**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం పిపి కుంట సమీపంలో బద్వేలు రూరల్ సీఐ నాగభూషణ్ ఆటో డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్ లు అందరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన అన్ని డాకుమెంట్స్ వ్యాలిడిటీ తో కలిగి ఉండాలన్నారు. అలాగే ఆటో డ్రైవర్ లు అందరూ యూనిఫామ్ ధరించాలని, ప్రయాణికులను ఆటో ఎక్కించుకునే సమయంలో మరియు వారిని దించే సమయంలో రోడ్ ఎడమ ప్రక్కకు ఆపి ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. అంతేగాక ఆటోలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, ఆటోను పరిమితి మించి వేగంగా పోనివ్వరాదన్నారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలను, ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని తదితర సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సోలార్ ల్యాంప్‌లు పంపిణి



**దువ్వూరు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:**
మండలంలోని రైతులకు ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుల పొలాల్లో అడవి పందుల నివారణకు సోలార్ లైట్‌డాప్స్‌ను పంపిణీ చేసినట్లు జిల్లా అధికారి శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు వారి పొలాల్లో సబ్సిడి కింద తక్కువ ధరకు వీటిని అందజేస్తున్నామని, అడవి పందులు, జంతువుల వారి నుండి పంట పొలాలను రక్షించుకునేందుకు వినియోగపడతాయని అన్నారు. పర్యావరణానికి హానీ లేకుండా వీటిని వినియోగించవచ్చు అన్నారు. సూర్య శక్తిని వినియోగించుకొని పొలాల్లో కీటక నాశనం నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ, బ్రహ్మయ్య, బాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి గడ్డి కోసం పాడి రైతులు



**దువ్వూరు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:**
కేసీ కాలువ కింద వరి పొలాల్లో ఉన్న వరి గడ్డి కోసం పాడి రైతులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది కేసీ కాలువ ఆయకట్టు కింద ఎక్కువ విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు. దిగుబడుల అనంతరం పొలాల్లో ఉన్న వరి గడ్డిని ట్రాక్టర్ల ద్వారా పెద్ద పెద్ద కట్టలు కట్టారు. వాటిని పాడి రైతులు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం వరి గడ్డి కట్ట కట్టిన దానిని 90 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి రైతులు వివిధ ప్రాంతాలకు తరలించుకొని పోతున్నారు. గతంలో ఎక్కువ డిమాండ్ ఉండేదని అయితే ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం ఎక్కువ కావడంతో వరి గడ్డికు డిమాండ్ తగ్గింది. అలాగే డిసెంబర్ నెలలో కురిసిన వర్షాలతో వరి గడ్డిలో కూడ నాణ్యత లోపించిందని పాడి రైతులు తెలిపారు. ఈ ఏడాది పాడి రైతులకు వరి గడ్డి కొరత లేకుండా బాగా దొరుకుతుంది.

## అందరినీ గౌరవించాలి..

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**
శనివారం కడపలోని మృత్యుంజయ కుంటలో స్వచ్ఛ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాదవిరెడ్డి, టిడిపి పొలిట్ భ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సమయంలో ట్రాన్స్ పార్మర్ దగ్గరలో ఒక ఏ ఎస్సై ఒక వర్గం వారిని చిన్న చూపు చూశారని మైనార్టీ నాయకులు బాబు బాయ్, దస్తగిరి బాధను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరూ సమానమేనని, ప్రతి ఒక్కరికి గౌరవించాలని అలాంటిది ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి మైనార్టీలను అవమానకరంగా మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆప్కాస్‌ను రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి




**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే పరువు సేవల కింద పని చేసే కార్మికులను రెగ్యులర్ చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదన్నారు. ఆప్కాస్‌ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని, దీంతో కార్మికుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్ కి దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీత భత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదని, ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం,శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు పర్మినెంట్ చేసే దిశగా కాకుండా దళారీ వ్యవస్థను తెచ్చిపెట్టేటట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శామ్ ప్రవీణ్, కార్యనిర్వహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు నేలటూరి పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు తేళ్ల కిరణ్, కార్మికులు చంద్ర సునీల్,జయన్న, పెంచలయ్య, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బాషా అధ్యాపకుడికి ప్రశంశలు

**వేంపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
ఒంగోలు, ఇడుపులపాయ లో ట్రిపుల్ ఐటీ లోని తెలుగు అధ్యాపకులు డా.జి.రవికుమార్ పలువురి ప్రశంశలు పొందారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం 2వ సాహిత్య, సాంస్క ృతిక మహాసభలు కడపలో శంకరాపురం లో శనివారం ప్రారంభం అయ్యాయి. ఆధునిక రాయలసీమ పద్యకావ్యాలు రాయలసీమ విశిష్టత" అంశంపై పత్రసమర్పణ చేసి ఆయన పలువురి ప్రశంసలు పొందారు ఈ సమావేశంలో రాయలసీమ ఆధునిక పద్యకవుల్లో రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, కట్టమంచి రామలింగారెడ్డి, వావిలికొలను సుబ్బారావు, పుట్టపర్తి నారాయణాచార్యులు, భైరపురెడ్డి నారాయణరెడ్డి, బెళ్ళూరి శ్రీనివాస మూర్తి, పాలావెంకట సుబ్బయ్య, తదితరులు గొప్పకావ్యాలను అందించారని, వీరితో పాటు పుట్టపర్తి కనకమ్మ, గంటి కృష్ణవేణమ్మ, కర్రా సుబ్బలక్ష్మమ్మ లాంటి కవయత్రులు సైతం పద్యకావ్యాలు రచించి సీమ ఖ్యాతి ని ఇనుమడింప చేశారని తమ పత్రసమర్పణలో తెలిపారు. నేటికీ రాయలసీమ నుండి అనేక పద్యకావ్యాలను రచించేవారు చాలా మంది వున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి వీరిని శాలువా,ప్రశంశాపత్రం తో సత్కరించారు. అనంతరం కవి సమ్మేళనం లో కూడా పాల్గొని "సీమ ఘనత"అంశంపై కవితాగానం చేశారు.వేంపల్లి చెందిన డా.జి.రవికుమార్ ఐఐఐటి ఒంగోలు, ఇడుపులపాయలో గత 8 సంవత్సరాలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా తెలుగు శాఖ లో విధులను నిర్వహిస్తున్నారు.



## సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని సిటిఎం క్రాస్‌రోడ్డు నందు జబ్బార్ అనే వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదే విధంగా సిటిఎం రోడ్డులోని తులసమ్మ, పట్టణంలోని అమ్మినేనివీధిలోని చిన్నరెడ్డప్పరెడ్డికి సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యాల బారిన పడిన పేదలు మెరుగైన వైద్యం పొందేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య శ్రీ కింద కూడా ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందిస్తొందన్నారు. నిరుపేదలు అందరూ ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎస్టేట్‌లోని టిఎన్ఆర్ కాలనీ నందు సిసిరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కురవంక మసీదు నందు మూడవ అంతస్థు నిర్మాణానికి పూజల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## కష్టపడి చదివితే మంచి పలితాలు సాదించవచ్చు



**లక్కిరెడ్డిపల్లె : ఫిబ్రవరి 08 ప్రభాత వార్త**
కష్టపడి చదివితే మంచి పలితాలు సాదించవచ్చుని మండల తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పక్కీరయ్య పేర్కొన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఆధ్వర్యంలో శనివారం ఏపి మోడల్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరిక్షలు ఎలా చదివితే మంచి పలితాలు సాదించవచ్చన్న విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరిక్షలు కేవలం రెండు నెలలు మాత్రమే ఉన్నాయని, పూర్తి స్థాయిలో విద్యార్థులు చదువుపైనే దృష్టిపెట్టి ఉత్తమ పలితాలు సాదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నారని ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యే క్లాసులు నిర్వహిస్తున్నారని విద్యార్థులు క్రమం తప్పకుండా క్లాసులకు హజరై మంచి మార్కులు సంపాదించుకోవచున్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో మెటీరియల్ అందిస్తామని బాగ చదివి మంచి పలితాలు సాదించాలన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక మాఘమాస పూజా కార్యక్రమాలు

**గోపవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాస ప్రారంభ పూజలు శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారికి పలు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అలాగే కుంభమేళ జలంతో, కాశి క్షేత్రం నుంచి తెచ్చిన పలు రకాల జలాలతో స్వామివారికి విశేష అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ అభిషేకాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామి అలంకారం చూసిన భక్తులు మాట్లాడుతూ స్వామి అమ్మవారిని చూసేందుకు రెండు కళ్ళు సరిపోవడం లేదన్నారు. ఇక్కడ స్వామి వారిని చూసిన అంత సేపు మనసులో ఎంత బాధ ఉన్న తగ్గిపోతుందని భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ అభిషేక కార్యక్రమం వీక్షించడం వలన పూర్వజన్మ పాప కర్మలు,పితృ శాప విమోచన,గండ దోషాలు పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులు తొలగిపోతాయని అందులోను లక్ష్మీనరసింహస్వామి శక్తి వంతులు, ఉగ్రరూపం దాల్చి తదుపరి శాంతి మూర్తిగా అవతరించిన స్వామి వారు కనుక అభిషేకంలో పాల్గొన్న చూసిన ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని పలువురు వేద పండితులు తెలిపారు. తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. తదుపరి అదే గ్రామానికి చెందిన మొరం రెడ్డి సుబ్బరామిరెడ్డి సతీమణి రవణమ్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు పరిష్కారం

**కలికిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
ప్రజా పరిష్కార వేధికలో రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదు చేసిన అర్జీలను శనివారం తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తన రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వెళ్లి అక్కడ ఫిర్యాదు దారులు గ్రామ పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించడం జరిగింది. కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీలో రెవెన్యూ సమస్యలపై గ్రామానికి చెందిన విమలమ్మ, మల్లికార్జునరెడ్డిలు ఇరువురు ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదులు చేసుకోవడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించడం జరిగింది. దీంతో తహసీల్దార్ మండల సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వో సురేష్‌కుమార్‌రెడ్డిలు గ్రామానికి వచ్చి స్థానిక గ్రామ పెద్దలైన ఎం.ఆనందరెడ్డి, మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఫిర్యాదుదారులను పిలిపించి పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో చీకటిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కోదండరామాలయంలో బీష్మఏకాదశి వేడుకలు



**ఒంటిమిట్ట పిభ్రవరి 8 ప్రబాతవార్త:**
స్దానిక కోదండరామాలయంలో శనివారం బీష్మఏకాదశి వేడుకలువైభవంగా నిర్వహించారు. బీష్మఏకాదశి సందర్బంగా కోదండరామాలయం భక్తులతో కిటకిటాడింది. పలు ప్రాంతానుంచి వచ్చి భక్తులు స్వామివారిని దర్శించుకున్నరు. శనివారం వేకువజామున అర్చకులు శ్రావన్‌కుమార్, పవన్‌కుమార్‌లు ఆభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఉత్సవ మూర్తులను ఆర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్‌కుమార్‌లు ప్రత్యేక ంగా ఆలంకరించి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఆనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. టిటిడి వారు భక్తులకు అన్న ప్రాసాదాలు పంఫిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడ ఆదికా రులు నవీన్, ప్రవీణ్‌కుమార్, వినోద్, నాయక్

## శ్రీ రాముని అవతారంలో...

**రామసముద్రం. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



రామసముద్రం మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ జనార్ధనస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వేడుకలలో భాగంగా 5వ రోజు శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి బటర్, కులశేఖర్ బటర్, ఉదయం శ్రీ వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అంగరంగ వైభవంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, నిర్వహించి శ్రీరామ అవతారంలో భక్తులకు ఉంజల సేవ నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామివారిని చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారిని దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద రాత్రి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

## శివ శివాని హై స్కూల్ 17వ వార్షికోత్సవం

### ప్రత్యేక అతిథి సినీ నటుడు గౌతమ్ రాజు రాక

**కడప, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**



నగరం ఎర్రముక్కపల్లెలోని శివ శివాని హై స్కూల్ 17వ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ రమణి ప్రకటనలో తెలిపారు, మరియు డైరెక్టర్ వీరబల్లి నాగేంద్రారెడ్డి ఈ కార్యక్రమానికి సినీ నటులు డాక్టర్ బి గౌతమ్ రాజు హాస్యనటులు, భారతి హాస్పిటల్ కంటి వైద్యం నిపుణురాలు స్వరూప రాణి ప్రత్యేక అతిథులుగా పాల్గొనుచున్నారని చీఫ్ గెస్ట్ గా రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ శివారెడ్డిపై వారందరూ ప్రత్యేక ఆహ్వానితులకు పాల్గొని ఈ కార్యక్రమంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచనలు సలహాలు విద్య యొక్క ప్రాముఖ్యతను వారి యొక్క అమూల్య సలహాలను తెలియజేస్తారని మరియు ఈ కార్యక్రమంలో ఆన్ ఎయిడెడ్ స్కూలు మేనేజ్మెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, కడప నగర పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొనచున్నారు.

## లోక కళ్యాణానికి తిరుమలకు పాదయాత్ర



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**
సర్వేజనాసుఖినో భవంతు అంటూ లోక కళ్యాణార్థం శనివారం టిడిపి నాయకులు వంగల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నుండి తిరుమలకు నాలుగవ సారి పాదయాత్ర ప్రారంభించారు. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం భక్తులు నాలుగవసారి పాదయాత్రగా వెళ్లారు. కడప జిల్లా ప్రొద్దుటూరు నుండి దాదాపు 500 మంది భక్తులు వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు టిటిడి కళ్యాణమండపం నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర వల్ల ప్రొద్దుటూరు ప్రజలకు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కలగాలని ఆకాక్షించారు. పాదయాత్ర చేసిన భక్తులందరూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వర్ధిల్లాలన్నారు. పాదయాత్ర చేసే భక్తులకు దారి మధ్యలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆ దేవదేవుడు ఆశీస్సులు అందించాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు టిడిపి నాయకులు తోట మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రగా వెళ్లే భక్తులకు స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి స్వామివారి దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి నాయకులు కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ గంజికుంట ఆంజనేయులు, మాజీ శివాలయం ఛైర్మన్ పల్లా శంకర నారాయణ, టిడిపి నాయకులు రసూల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి గొప్ప వరం

**చిట్వేలి, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:**
కష్టాలలో ఉన్న అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి ఒక గొప్ప వరం అని స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. శనివారం కూడా ఛైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి తో కలిసి మండల పరిధిలోని పలు గ్రామాలలో సహాయనిధి చెక్కులు బాధితులకు పంపిణీ చేశారు. తిమ్మాయపాలెం పంచాయతీ బాకరాపురం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓబినేని ఈశ్వరయ్యకు 493499 రూపాయలు,మైలపల్లి పంచాయతీ ఎం రాచపల్లి గ్రామానికి చెందిన వెలిగండ్ల ఈశ్వరరాజు కుటుంబానికి 84928 రూపాయలు, చిట్వేలి గ్రామం బ్రాహ్మణ వీదికి చెందిన చెంజీ మునెమ్మ కు 81000 రూపాయల చెక్కులను వారు ఇరువురు అందించారు. తదుపరి ఆయా గ్రామాలలో పర్యటించి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధి పొందిన బాధితులు ఎమ్మెల్యేకు,ముక్కా కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కాకర్ల నాగార్జున, గుత్తి నరసింహ, చంగల్ రాయుడు, పెంచల్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మాదాసు నరసింహ, మన్మధ, విశ్రాంత ఉపాధ్యాయుడు ఓబినేని నరసయ్య, పెంచలయ్య, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రంగయ్య యాదవ్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

